# విజ్ఞాన్‌లో వేడుకగా నేషనల్ ఫార్మసీ వీక్




విజ్ఞాన్‌లో ముఖ్యఅతిథి డాక్టర్ కుమార్‌వేలును సన్మానం చేస్తున్న కళాశాల అధ్యాపకబృందం

చేబ్రోలు : వారంలో ఐదురోజులు వ్యాయామం క్రమం తప్పకుండా చేస్తే మధుమేహ వ్యాధి నుంచి రక్షణ పొందొచ్చని గుంటూరు రమేష్ ఆస్పత్రి న్యూరాలజీ విభాగాధిపతి డాక్టర్ కుమార్ వేలు తెలిపారు. చేబ్రోలు మండలం వడ్లమూడిలోని విజ్ఞాన్ ఫార్మసీ కళాశాలలో నేషనల్ ఫార్మసీ వీక్ (జాతీయ ఫార్మసీ వారోత్సవాల) ముగింపు వేడుకలను శుక్రవారం వైభవంగా నిర్వహించారు. వారం రోజుల పాటు విజ్ఞాన్ ఫార్మసీ కళాశాలలో ప్రత్యేక కార్యక్రమాలు జరిగాయి. ముగింపు సభకు కుమార్‌వేలు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం మన దేశాన్ని వణికిస్తున్న అతి పెద్ద సమస్యల్లో మధుమేహ వ్యాధి కూడా ఒకటని చెప్పారు. 2020 నాటికి ఒక్క దక్షిణ భారతదేశంలోనే 50 మిలియన్ల మంది డయాబెటిస్ రోగులు ఉంటారనే చేదు నిజం ఇటీవలి ఓ సర్వేలో వెల్లడైందని హెచ్చరించారు. ఈ వ్యాధి నివారణ, నియంత్రణలో ఫార్మసిస్టులు కీలకంగా వ్యవహరించాల్సిన తరుణం ఆసన్నమైందని చెప్పారు. గుండె పోటు రావడానికి గల ముఖ్య కారణాల్లో షుగర్ వ్యాధి కూడా ఒకటని చెప్పారు. 'డయాబెటిస్ నివారణలో ఫార్మాసిస్టుల పాత్ర' అనే అంశంపై సెమినార్ నిర్వహించారు. అనంతరం కుమార్‌వేలును ఘనంగా సత్కరించారు. విజ్ఞాన్ ఫార్మసీ కళాశాల విద్యార్థుల ఆధ్వర్యంలో విజ్ఞాన్ కో ఆపరేటివ్ జూనియర్ కళాశాల విద్యార్థులు, అధ్యాపకులకు ఉచిత వైద్యపరీక్షలు నిర్వహించారు. ఫార్మసీ విద్యార్థులకు బృందచర్చలు, వ్యాసరచన, వక్తృత్వం, పోస్టర్ ప్రజంటేషన్, వైజ్ఞానిక ప్రదర్శన తదితర అంశాలపై వారం పాటు పోటీలు నిర్వహించి విజేతలకు శుక్రవారం ముగింపు సభలో బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో విజ్ఞాన్ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ పి.శ్రీనివాసబాబు, ఫార్మసీ కళాశాల సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

03-12-16 SAKSHI

# నడక వ్యాయామంతో మధుమేహం దూరం




డాక్టర్ కుమార్‌వేలును సన్మానించిన ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీనివాసబాబు

పొన్నూరు: 3 కిలోమీటర్ల మేర నడక, అరగంట పాటు వ్యాయామం వారంలో ఐదు రోజుల పాటు క్రమం తప్పకుండా పాటిస్తే మధుమేహ వ్యాధి బారినుంచి రక్షణ పొందవచ్చని గుంటూరు రమేష్ ఆసుపత్రి న్యూరాలజీ విభాగాధిపతి డాక్టర్ కుమార్ వేలు పేర్కొన్నారు. చేబ్రోలు మండల పరిధిలోని వడ్లమూడి విజ్ఞాన్ ఫార్మసీ కళాశాలలో నిర్వహించిన జాతీయ ఫార్మసీ వారోత్సవాల ముగింపు కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రస్తుతం మన దేశాన్ని వణికిస్తున్న అతిపెద్ద సమస్యల్లో మధుమేహం కూడా ఒకటని చెప్పారు. 2020 నాటికి ఒక దక్షిణ భారతదేశంలోనే 50 మిలియన్ల మంది డయాబెటిస్ రోగులు ఉంటారనే ఓ చేదు నిజాన్ని ఇటీవల ఓ సర్వేలో వెల్లడైందని తెలిపారు. ఈ వ్యాధి నివారణ నియంత్రణలో ఫార్మాసిస్టులు కీలకపాత్ర పోషించాల్సిన అవసరం ఉందన్నారు. గుండెపోటు రావడానికి గల ముఖ్య కారణాల్లో ఈ వ్యాధి ఒకటని చెప్పారు. అనంతరం ఆయన్ని కళాశాల యాజమాన్యం సన్మానించి జ్ఞాపికను అందజేసింది. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి. శ్రీనివాసబాబు పాల్గొన్నారు.

03-12-16 Eenadu